ప్రతిపక్షం
www.prathipaksham.in

మంగళవారం 14.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 204 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu



రెండో టెస్టు గెలుపు దిశగా టీమిండియా 12

మద్యం షాపులకు నింపాదిగా అర్జీలు

2,620 షాపులకు 5,663 దరఖాస్తులే



- అత్యధికంగా రంగారెడ్డిలో 2,353
- అతి తక్కువగా అదిలాబాదులో 142
- 18తో దరఖాస్తుల స్వీకరణకు గడువు పూర్తి
- చివరి రోజులలో పెరుగుతాయన్న అధికారులు
- నిరుడు వచ్చిన దరఖాస్తులు 1.32 లక్షలు
- చివరి రెండు రోజులలోనే 50 వేల దాకా
- ఈసారి కూడా అలాగే వస్తాయని 'ఎక్సైజ్' భరోసా
- డివిజన్, జిల్లాలవారీగా ప్రత్యేక కౌంటర్లు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 13: మద్యం షాపులకు ఎక్సైజ్ శాఖ రెండేండ్లకోసారి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. దీనితో తెలంగాణ ప్రభుత్వానికి ప్రధాన ఆదాయవనరుగా ఉన్న మద్యం షాపులకు తెలంగాణ అంతటా దరఖాస్తుల జోష్ కొనసాగుతోంది. 2620 మద్యం షాపులకు నూతన అబ్కారీ విధానం ప్రకారం టెండర్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటి వరకు తెలంగాణ అంతటా 5,663 దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 18తో దరఖాస్తుల స్వీకరణకు గడువు పూర్తవుతుంది. రెండేళ్ల క్రితం మద్యం షాపులకు 1.32 లక్షల దరఖాస్తులు వచ్చాయి. చివరి రెండు రోజులలో 45 వేల నుంచి 50 వేల దరఖాస్తులు వచ్చాయి. ఇపుడు 13నుంచి 18వరకు సాగే దరఖాస్తులకు 14 తేదీన మినహా మిగతా తేదీలలో ఆశాజనకంగా దరఖాస్తులు వస్తాయని అబ్కారీ అధికారులు పేర్కొంటున్నారు. చివరి మూడు రోజులలో దరఖాస్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్న అంచనాతో అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. డివిజన్లవారీగా, రంగారెడ్డి, హైదరాబాద్ డివిజన్లలోను, ఉమ్మడి జిల్లాలవారీగా కూడా అదనపు కౌంటర్లు ఏర్పాటుకు తగిన చర్యలు

..:: మిగతా 2లో

ప్రతి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులను హాస్టళ్లతో అనుసంధానించాలని సీఎం సూచించారు. హాస్టళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, అత్యవసర సమయాలలో వైద్యులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు తరచుగా హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చూడాలన్నారు. స్కాలర్‌షిప్‌లు, సిబ్బంది జీతాలు, డైట్ చార్జీలు, నిర్మాణ ఖర్చులు, ఇతర ఖర్చులు, బకాయిల చెల్లింపు, హాస్టళ్ల నిర్వహణకయ్యే నెలవారీ ఖర్చులు, బకాయిల చెల్లింపునకు అవసరమైన మొత్తానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు.



హాస్టల్ ఖర్చులకు రూ.60 కోట్లు

అత్యవసర పనులకు ఉపయోగించాలి

భోజనం, జీతాలు, మౌలిక వసతులకు ప్రాధాన్యం

- విద్యార్థులు, ఉద్యోగులు, సిబ్బందికి ముఖ గుర్తింపు
- స్థానిక వైద్య కళాశాలలతో హాస్టళ్ల అనుసంధానం
- విద్యార్థులకు నిరంతరం వైద్యారోగ్య పరీక్షలు
- ఆహార నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి
- వైద్య సేవలు, సాంకేతికత, తనిఖీలకు ప్రత్యేక యాప్‌లు
- 24 గంటలూ వైద్యులు అందుబాటులో ఉండేలా హాట్‌లైన్
- సీనియర్ అధికారులు పర్యవేక్షణ బాధ్యత తీసుకోవాలి
- కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు తరచుగా హాస్టళ్లను సందర్శించాలి
- సంక్షేమ వసతి గృహాల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 13: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతిగృహాలలో అత్యవసర పనుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.60 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ నిధులను డైట్ చార్జీలు, తాత్కాలిక సిబ్బంది జీతాలు, మోటార్ల మరమ్మతులు, ఇతర అత్యవసర పనులకు వినియోగించుకునే వెసులుబాటు కలిగించింది. ఇందుకు సంబంధించిన నిధుల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయా శాఖల సీనియర్ అధికారులకు అందజేశారు. సంక్షేమ గృహాలు, విద్యా సంస్థలపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి సోమవారం నాడు సమీక్ష నిర్వహించారు. సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది

..:: మిగతా 2లో



గూగుల్ మ్యాప్స్‌కు పోటీగా 'మ్యాపుల్స్'

గూగుల్ మ్యాప్‌స్‌కు గట్టి పోటీనిచ్చేలా ఓ స్వదేశీ యాప్‌కు కేంద్రం మద్దతుగా నిలిచింది. గూగుల్ మ్యాప్స్ కన్నా మెరుగైన ఫీచర్లతో భారతదేశంలో తయారైన 'మ్యాపుల్స్' నావిగేషన్ యాప్ అద్భుతంగా పనిచేస్తోందని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కొనియాడారు.

11



ట్రంప్‌ను వరించిన అత్యున్నత పౌర పురస్కారం

గాజాలో శాంతి ఒప్పందం కుదిర్చినందుకుగానూ ట్రంప్‌కు తన దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఆనర్' ను ఇజ్రాయిల్ ప్రకటించింది.

11

రాష్ట్రంలో హ్యామ్ రోడ్ల నిర్మాణం



- ఐదు రహదారులకు కేంద్రం ఆమోదం
- రూ.25,661 కోట్లతో 431 కిలోమీటర్లు
- ట్రిపుల్ ఆర్ నిర్మాణానికి రూ.15,627 కోట్లు
- జాతీయ రహదారి '161 ఎఎ'గా గుర్తింపు
- మారనున్న తెలంగాణ రోడ్ల ముఖచిత్రం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 13: తెలంగాణ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. హ్యామ్ విధానంలో కొత్త జాతీయ రహదారుల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. రూ.25,661 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 431 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించనున్నారు. కేంద్రం 40 శాతం,

..:: మిగతా 2లో



'జూబ్లీహిల్స్' నోటిఫికేషన్ విడుదల

- 21వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ
- 22న పరిశీలన, 24 వరకు ఉప సంహరణ
- పోలింగ్ వచ్చే నెల 11న, కౌంటింగ్ 14న
- తొలి రోజు 10 నామినేషన్లు దాఖలు
- రెండు పార్టీలు: 8 మంది స్వతంత్రులు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 13: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. సోమవారం నుంచి 21 వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం

..:: మిగతా 2లో



స్థానికుల నియామకాలపైనే ఇక దృష్టి

దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కీలక ప్రకటన చేసింది. హెచ్-1బీ వీసా ఉద్యోగుల మీద ఆధారపడటాన్ని తగ్గించుకుంటున్నట్లు వెల్లడించింది.

11

ఆర్థిక శాస్త్రంలో

ముగ్గురికి నోబెల్

- ప్రకటించిన రాయల్ స్వీడిష్ కమిటీ
- మోకిర్, అఘియాన్, హోవిట్ కు అవార్డులు
- ఆవిష్కరణలతో జరిగే ఆర్థిక ప్రగతి వివరణ

స్టాక్‌హోమ్ (స్వీడన్)

అక్టోబర్ 13 : ఆర్థిక శాస్త్రంలో ఈ యేడాది ముగ్గురికి నోబెల్ పురస్కారాన్ని ప్రకటించారు. జోయల్ మోకిర్, ఫిలిప్ అఘియాన్, పీటర్ హోవిట్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశామని నోబెల్ కమిటీ వెల్లడించింది. ఆవిష్కరణలతో జరిగే ఆర్థిక ప్రగతిని ఈ శాస్త్రవేత్తలు వివరించారని పేర్కొంది. నోబెల్ పురస్కారానికి వచ్చే సగం

..:: మిగతా 2లో







పూరణ్ కుమార్ ఆత్మహత్య దారుణం

- నిందితులపై ఇప్పటికీ చర్యలు లేవు
- ప్రధాని, హోమ్ మంత్రి బాధ్యతను నిర్వర్తించాలి
- ఈ సంఘటన మానవ హక్కుల ఉల్లంఘన
- బాధిత కుటుంబానికి అండగా ఉంటాం
- చండీఘర్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఫోన్ లో పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో



చండీఘర్, అక్టోబర్ 13: తెలంగాణకు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి పూరణ్ కుమార్ మరణం తనను తీవ్రంగా బాధించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇది నిజంగా చాలా దురదృష్టకర ఘటన అని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల మానసిక వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడిన అడిషనల్ డీజీ పూరణ్ కుమార్ కుటుంబాన్ని సోమవారం ఆయన పరామర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోనులో పరామర్శించి సంఘీభావం తెలిపారు. పూరణ్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటామని సీఎం భరోసా ఇచ్చారు. అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడారు. ఉత్తమ సేవలకుగాను రాష్ట్రపతి పతకం అందుకున్న గొప్ప అధికారి ఆత్మహత్య చేసుకోవడం తీవ్రంగా కలచి వేసే అంశమని ఆవేదన వ్యక్తం చేశారు. డీజీపీ కపూర్, ఎస్పీ నరేంద్ర తనను అడుగడుగునా అవమానించి, వేధించడంతోనే చనిపోతున్నానని సూసైడ్ నోట్ లో స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. ఏడు రోజులు గడుస్తున్నా హర్యానా ప్రభుత్వం, చండీఘర్ పోలీసులు

..:: మిగతా 2లో



భూటాన్ నష్ట పరిహారం చెల్లించాలి

పశ్చిమ బెంగాల్‌ను అతలాకుతలం చేసిన వరదల విషయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పొరుగు దేశమైన భూటాన్‌పై సంచలన ఆరోపణలు చేశారు.

11